



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

సోమవారం 19 మే 2025

పేజీలు - 08




# మహా సందడి!

## కడపలో పర్యటించిన రాష్ట్ర మంత్రులు

- పండుగ వాతావరణంలో టీడీపీ మహానాడు
- చురుగ్గా సాగుతున్న ఏర్పాట్లు
- కడపలో మకాం వేసిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా
- హోంమంత్రితో పాటు మరో ఏడుగురు మంత్రుల పర్యటన
- వేదిక ప్రాంగణం పరిశీలన.. ఏర్పాట్లపై పలు సూచనలు
- జిల్లా ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలతో ప్రత్యేక సమావేశం
- మహానాడు విజయవంతానికి ప్రత్యేక కమిటీల నియామకం

కడప బ్యూరో- మేజర్‌న్యూస్

మహానాడును తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. కడప వేదికగా ఈ నెల 27, 28, 29వ తేదీలలో జరిగే ఈ మహానాడును పండుగ వాతావరణంలో వైభవంగా నిర్వహించాలని ఆపార్టీ నిర్ణయించింది. అందుకు తగ్గట్లు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కడప నగర సమీపంలోని కమలాపురం నియోజక వర్గం చింతకొమ్మదిన్నె పబ్బాపురంలోని 135 ఎకరాల సువిశాల ప్రాంగణంలో ప్రతినిధుల సభ, బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఇప్పటికే కడపలో మకాం వేశారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, పోలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డిలు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు. భూమి చదును పూర్తయింది. నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆదివారం రాష్ట్ర హోం మంత్రి అనిత, జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత తోపాటు మంత్రులు పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్‌రెడ్డి, వాసంశెట్టి సుభాష్, నిమ్మల రామనాయుడు, అనగాని సత్యప్రసాద్, ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ తదితర నేతలు కడపకు చేరుకుని సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. దీంతో జిల్లాలో మహా సందడి నెలకొంది.

మిగతా 2పేజీలో

## నేటి నుంచి నియోజక వర్గాల్లో మినీ మహానాడు..



## సమిష్టిగా విజయవంతం చేద్దాం..

రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ పిలుపు

## సిపిఐ జిల్లా మహాసభలు

# జయప్రదం చేయండి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఈశ్వరయ్య




7లో

## కడప పీ 4 స్టార్టప్‌కు

# శ్రీకారం!

- నేడు శంఖుస్థాపన చేయనున్న జిల్లా ఇంచార్జి మంత్రి సవిత
- రూ.10 కోట్ల అంచనాతో నిర్మించనున్న స్టార్టప్ సెంటర్
- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్

పారిశ్రామిక ప్రగతికి, యువతలో ఆవిష్కరణకు, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించబడిన "స్టార్టప్ కడప ఎంట్రప్రెన్యూర్‌షిప్ సెంటర్" నిర్మాణానికి శంఖుస్థాపన జరగనుంది. ఈ కేంద్రాన్ని కడప ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో సోమవారం జిల్లా ఇంచార్జి మంత్రి సవిత శంఖుస్థాపన చేయనున్నారని, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేంద్రం యువ స్టార్టప్ వ్యవస్థాపకులు, ఫ్రీలాన్సర్లు, చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థల అభివృద్ధికి పునాది వేస్తూ, కడపను వ్యాపార అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక పాత్ర పోషించనుంది. దేశ, విదేశాల్లో స్థిరపడిన కడప జిల్లా వాసుల సహకారంతో, వారిని అనుసంధానం చేసుకుని

...మిగతా 2పేజీలో



## మహానాడు కార్యక్రమాన్ని
# జయప్రదం చేయండి

**పులివెందుల పార్టీ కార్యాలయంలో మంత్రి సవిత దిశా నిర్దేశాలు**

**పార్టీ కార్యాలయంలో నాయకుల,కార్యకర్తల సమావేశం**




**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కడప జిల్లా టిడిపి ఇన్చార్జ్ మంత్రి సవిత మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పులివెందుల టిడిపినాయకుల తో,కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి రేపు జరగ బోయే తిరంగా యాత్ర కార్యక్రమం అలాగే నియోజకవర్గ స్థాయి మహానాడు మరియు 27,28,29 తేదీలలో కడప లో జరిగే మహానాడు కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది.కడపలో జరగబోయే మహానాడు కార్యక్రమంలో పరిశీలించడానికి వెళుతూ మార్గమధ్యలో పులివెందుల టిడిపి కార్యాలయానికి విచ్చేసిన సవిత టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో మంత్రి మహానాడు సమాలోచనలు జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పులివెందుల నుంచి మహానాడుకు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులను కార్యకర్తలను అభిమానులను సమీకరించాలని పార్టీ వర్గాలకు సూచించారు. పార్టీలో వర్గ విభేదాలు లేకుండా అందరూ కలిసి మహానాడు ను విజయవంతం చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో హైకెనాల్ చెర్మెన్ జోగిరెడ్డి, స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ భాషా, శివ మోహన్ రెడ్డి, నల్లగారి. భాస్కర్ రెడ్డి, వెంకట్రామి రెడ్డి, విశ్వ నాథ్ రెడ్డి,అక్కులాగారి. విజయ్ కుమార్ మరియు పులివెందుల,లింగాల, తొండూరు మండల నాయకులు పాల్గొన్నారు.

## దగ్గుసాని వారి పెళ్లి వేడుకల్లో వైసిపి నాయకులు

**నూతన వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మనోహర్ రెడ్డి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని ఎస్సీ ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగినటువంటి దగ్గుసాని లక్ష్మీ ప్రసన్న, ప్రణీత్ రెడ్డి పెళ్లి వేడుకలలో వైకాపా నాయకులు హాజరయ్యారు. ఈ వివాహ మహోత్సవ వేడుకలకు దుగ్గసాని నాగిరెడ్డి దుగ్గుసాని గంగమ్మ వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, బొగుడుపల్లి వైసిపి నాయకులు సుదర్శన్ రెడ్డి ఎక్స్ సింగిల్ విండో ప్రెసిడెంట్ ఈశ్వరయ్యలు నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో దగ్గుసాని వారి బంధుమిత్రులు వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నిశ్చితార్థ వేడుకల్లో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలో రాచమల్లు ఫంక్షన్ హాల్ నందు ఆదివారం దిద్దె కుంట సుబయ్య కుమార్తె నిర్చితార్థ వేడుకలో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హాజరై ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నిశ్చితార్థ వేడుకలు అనంతరం తొందరలో ఒకటి అవుతున్న నూతన వధూవరులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిశ్చితార్థ వేడుకల్లో ఎమ్మెల్సీతో పలువురు ఆప్యాయంగా పలకరిస్తూ పలు విషయాలను వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో దిద్దికుంట సుబ్బయ్య బంధుమిత్రులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహా సందడి!

(మొదటి పేజీ తరువాయి)

కడప వేదికగా తొలిసారి జరుగుతున్న మహానాడు సంబరానికి టీడీపీ భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం వద్ద 135 ఎకరాలను ఎంపిక చేసి ఏర్పాట్లు మొదలు పెట్టింది. ఈనెల 27, 28న మొదటి రెండు రోజుల ప్రతినిధుల సభతో పాటు చివరి రోజు 29న భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నారు. రాయలసీమలోని 52 అసెంబ్లీ నియోజక వర్గాల నుంచి భారీ జనసమీకరణ జరుగుతోంది. దాదాపు 7లక్షల మంది వరకు బహిరంగ సభకు తరలివచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఎన్నడూ జరగని విధంగా సభను నిర్వహించాలని ఆపార్టీ అధిష్టానం నిర్ణయించింది. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు సాగుతున్నాయి. ప్రతినిధుల సభకు హాజరయ్యే టీడీపీ క్యాడర్‌కు అవసరమైన భోజన ఏర్పాట్లు సమీపంలోనే చేస్తున్నారు. దీనికోసం ప్రత్యేక షెడ్లు నిర్మిస్తున్నారు. సభ ప్రాంగణానికి ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. సభకు హాజరయ్యే నేతలకు, కార్యకర్తలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సమీపంలోని 3వేల ఎకరాల్లో పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తున్నారు. దీనికి సంబంధించి కూడా భూమి చదును, జంగిల్‌క్లియరెన్స్ ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి ఆధ్వర్యంలో పూర్తయ్యాయి. ఈ పనుల్లో మరింత వేగం పెంచేందుకు రాష్ట్ర మంత్రులు ఆదివారం కడపలో పర్యటించారు. మహానాడు సభా వేదిక ప్రాంగణ స్థలాన్ని టీడీపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, ఎమ్మెల్యే పులివర్తి నాని, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభితో కలిసి మంత్రి సవితమ్మ పరిశీలించారు. పార్టీ నేతలకు పలు సూచనలు ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ మహానాడుకి 5 నుంచి 7 లక్షలాదిమంది టీడీపీ నేతలు, కార్యకర్తలు తరలి వస్తారని టీడీపీ నేతలు అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా ఎవరికీ ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి సవితమ్మ తెలిపారు. అందులో భాగంగా రాష్ట్ర మంత్రులు కడపకు చేరుకుని ప్రత్యేక సమావేశం నిర్వహించారు. హోంమంత్రి అనిత, జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్అండ్‌బి శాఖా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర రవాణా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, అమర్‌నాథరెడ్డి, జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్సీ రామ్ భూపాల్ రెడ్డి, పులివర్తి నాని, దామచర్ల సత్య, కొమ్మారెడ్డి పట్టాభి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**సమిష్టి కృషితో విజయవంతం చేద్దాం..: పల్లా శ్రీనివాస్**

ఈ నెల 27,28,29 వ తేదీలలో విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం



స్థానిక అతిథిగృహంలో మహానాడు సన్నాహక కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రులు, జిల్లా ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ.. కడపలో మహానాడు సభకు మొదట మూడు చోట్ల స్టల పరిశీలన చేయడం జరిగినది. అనంతరం కమలాపురం నియోజక వర్గంలోని పబ్బాపురం పొలంలో దాదాపు 145 ఎకరాలు స్థలాన్ని కమిటీ ఎంపిక చేయడం జరిగినది. ప్రస్తుతం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇది మహానాడు మనపండుగ. ప్రతి ఒక్కరు బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని శ్రీనివాస్ కోరారు. కాగా సమావేశం ప్రారంభానికి ముందు రాయిచోటి మాజీ శాసన సభ్యులు పాలకొండ రాయుడు మృతికి రెండు నిముషాలు మౌనం పాటించారు. తదనంతరం సభా కమిటి, పార్కింగ్ కమిటీ, బ్లెడ్ క్యాంప్ హెల్త్ కమిటీ, పార్కింగ్ కమిటీ, పబ్లిక్ డిజైన్ కమిటీ, క్యాటరింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని సమావేశం తీర్మానం చేశారు. ఈ కమిటీల్లో ఎవరికి ఏబాధ్యతలు ఇచ్చినా ప్రతి ఒక్కరం సమిష్టితో చేస్తామని తీర్మానం చేశారు. ఈసమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, కమాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, కడప ఎమ్మెల్యే ఆర్ మాధవీరెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహా రెడ్డితో పాటు జిల్లా టీడీపీ నేతలు బి.హరిప్రసాద్, ఎస్.గోవర్ధన్‌రెడ్డి, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, జమ్మలమడుగు టీడీపీ నాయకుడు సి భూపేష్ సుబ్బరామిరెడ్డి, బద్వేల్ నాయకుడు రితేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నేటి నుంచి నియోజక వర్గాల్లో మినీ మహానాడు..**

మహానాడుకు ముందు జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించి పార్టీ శ్రేణులను సమాయత్తపరచాలని ఇప్పటికే టీడీపీ అధిష్టానం జిల్లా నేతలను ఆదేశించింది. ఈనెల 19,20,21 తేదీలలో ప్రతి నియోజక వర్గ కేంద్రంలో మినీమహానాడు నిర్వహించాలని సూచించింది. అందులో భాగంగా ఎమ్మెల్యేలు, పార్టీ నియోజక వర్గ ఇంఛార్జిలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ముఖ్యనేతలకు బాధ్యతలు అప్పగిస్తున్నారు.





# కడప పీ 4 స్టార్టప్‌కు శ్రీకారం!

(మొదటి పేజీ తరువాయి)

ఈ స్టార్ట్ అప్ హబ్ ను ముందుకు తీసుకువెళ్తామన్నారు.

**ప్రాజెక్ట్ లక్ష్యాలు..**

స్టార్టప్ కడప కేంద్రం ఆవిష్కరణను ప్రోత్సహించడమే కాక, ఆలోచనల నుంచి అభివృద్ధి చెందిన వ్యాపారాల వరకు అన్ని దశల్లో స్టార్టప్‌లకు మద్దతు అందించేందుకు రూపొందించబడింది. ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, వృత్తిపరమైన వర్క్‌స్పేస్‌లు, సహకార వాతావరణం వంటి అంశాలతో యువతకు అవసరమైన అన్ని వనరులు ఈ కేంద్రం అందించనుంది.

**నిర్మాణ వివరాలు..**

జీం3 అంతస్తులు, 25,000 చదరపు అడుగుల విస్తీర్ణం
పీఈబీ టెక్నాలజీ ఆధారంగా నిర్మాణం
25-30 కార్లకు పార్కింగ్, ద్విచక్ర వాహనాల కోసం ప్రత్యేక స్థలాలు,
ల్యాండ్‌స్కేప్డ్ డ్రైవ్‌వే, లాబీ ఏర్పాటు.
గ్రౌండ్ ఫ్లోర్ లో డబుల్ హైట్ లాబీ, రిసెప్షన్, వేచి ఉండే ప్రదేశం, 200 సీట్ల ఆడిటోరియం, క్యాఫెటీరియా
మొదటి అంతస్తులో కాన్ఫరెన్స్ హాల్స్, మీటింగ్ రూములు, శిక్షణ గదులు
రెండవ, మూడవ అంతస్తుల్లో ఓపెన్ వర్క్‌స్టేషన్లు, ప్రైవేట్ గ్లాస్ కేబిన్లు, ఐడియా పాడ్లు, ఇన్‌ఫార్మల్ లౌంజ్‌లు, బ్రేక్‌ఔట్ జోన్లు ఏర్పాటు చేయటం జరుగుతుంది.

**మౌలిక సదుపాయాలు..**

ట్విన్ లిఫ్ట్ కోర్, ఎనర్జీ ఎఫిషియెంట్, సోలార్ రూఫ్‌కు అనుకూలత, వేగవంతమైన ఇంటర్నెట్ కనెక్టివిటీ, పచ్చదనం, నీడలతో కూడిన వాక్‌వేలు, సురక్షిత సైట్ అభివృద్ధి చేస్తారు.

**ప్రాజెక్ట్ మొత్తం వ్యయం..**

ఈ ప్రాజెక్టును రూ. 10 కోట్లు అంచనా వ్యయంతో నిర్మించబడింది. షిర్డీసాయి ఎక్ట్రికల్స్ రూ.4 కోట్లు విరాళం అందించారు. ఇందులో సివిల్ నిర్మాణం, ఫినిషింగ్ పనులు, హెచ్ వీఏసీ, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ వ్యవస్థలు, మరియు సైట్ అభివృద్ధి వ్యయాలు ఉన్నాయి. "స్టార్టప్ కడప" కేవలం ఒక భవనం మాత్రమే కాదు %-% ఇది యువత కలలకు రూపురేఖలు ఇచ్చే వేదిక. ఆవిష్కరణ, ఆధునికత, అభివృద్ధికి దిక్సూచిగా ఇది నిలవనుంది. కడపను పారిశ్రామిక, సాంకేతిక దిశలో ముందుకు నడిపించేందుకు ఇది ఒక మంచి ప్రాజెక్ట్ అని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు

కడప క్రైమ్ - మేజర్‌న్యూస్: రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పోలీసు అధికారులు సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా కడప జిల్లాలో రోడ్డు భద్రత పై కర్నూలు రేంజ్ డీఐజీ డా. కోయ ప్రవీణ్ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ సూచనలతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులకు, యువతకు, ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు, ద్విచక్ర వాహన దారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ హెల్మెట్‌లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుం డా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. పిల్లలపై చాలా గురుతర బాధ్యతలు ఉన్నాయని, వారి తల్లిదండ్రులు, అన్నదమ్ములతో సుఖసంతోషాలతో ఉండాలంటే వారి పెద్దలకు రోడ్డు భద్రతపై చెప్పాల్సిన అవసరం ఉందని అవగాహన కల్పించారు. విద్యార్థులు రోడ్ క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

**మైనర్‌లకు వాహనం ఇవ్వకూడదని తల్లి దండ్రులకు సూచన..**

వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు, లైసెన్స్ లను చోదకులు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని అన్నారు. పౌరులందరూ రోడ్డు భద్రతా నియమాలకు కట్టుబడినప్పుడే ప్రమాదాలు



అరికట్టవచ్చన్నారు. ఆటో, టాక్సీ డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, యూనిఫామ్ ధరించాలని, క్రమశిక్షణతో వాహనం నడపాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని తెలిపారు. పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపడం వల్లనే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నా రు. డ్రైవింగ్ చేసేటప్పుడు మానసిక, శారీరక ఏకాగ్రత ఎంతో అవసర మన్నారు. ఇతర ఆలోచనలతో, అతి వేగంతో వాహనాలు నడపరాదని సూచించారు.

# నేడు సభాభవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

## డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

కడప - మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

**సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ :**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం సభాభవన్‌లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునన్నారు. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు.

# రాజ్యాంగ రక్షణలో న్యాయవాదుల పాత్ర కీలకం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: రాజ్యాంగ రక్షణలో న్యాయ వాదుల పాత్ర కీలకమని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్) రాష్ట్ర కమిటీ సభ్యులు పచ్చా కిరణ్ తెలిపారు. ఆదివారం జనవిజ్ఞాన వేదిక, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో నందిని క్లాత్ మార్కెట్ నందు జెవివి కార్యాలయంలో లాసెట్ అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో ఐలు(ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్) పాల్గొని, లాసెట్ అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారతదేశ ప్రజలకు రాజ్యాంగమే అత్యున్నతమైనదన్నారు. రాజ్యగం ద్వారా ప్రజలకు సమాన అవకాశాలు కల్పించారని, రాజ్యాంగ రక్షణలో న్యాయవాదుల పాత్ర కీలకమన్నారు. జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ రెడ్డి మాట్లాడుతూ, వివిధరకాల పోటీపరీక్షల కు, ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌కు జనవిజ్ఞానవేదిక, ఐలూ సంఘాలు అవగా హన కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అభ్యర్థులు, అవకాశాలను ఉపయోగించుకోవాలన్నారు. జూన్ 5న జరుగు లాసెట్ పరీక్షకు సంబంధించి లా ఆప్టిట్యూడ్, రీజనింగ్, జనరల్ అవేర్నెస్ సబ్జెక్టుల పట్ల అవగాహన కల్పించారు. సబ్జెక్టులను పోటీ పరీక్షల నిపుణులు రవి, రాజు, రమణ, హరిత బోధించారు. లా స్టూడెంట్స్ రాష్ట్ర



కన్వీనర్ అహ్మద్ మాట్లాడుతూ, లాసెట్ అభ్యర్థులకు ఆన్లైన్,ఆఫ్లైన్ మోడ్ లో ప్రిపరేషన్ కోసం గైడెన్స్ ఇస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో జెవివి నాయకులు సునీత, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు

## తీవ్ర గాయాలైన ద్విచక్ర వాహనదారుడు పరారైన కారులోని వ్యక్తులు..



ఖాజీపేట, మేజర్‌న్యూస్: ఖాజీపేట మండలం కుమ్మరకొట్టాలు సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వేగంగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది, ఈ ఘటనలో వల్లూరు మండలానికి చెందిన నారాయణ (ప్రతాప్) అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి మైదుకూరులోని ఏపీఎస్ ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ విభాగంలో అనౌన్స్‌మెంట్ స్పీకర్‌గా పనిచేస్తున్న నారాయణ, శనివారం సాయంత్రం డ్యూటీ కోసం వల్లూరు నుంచి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. ఖాజీపేటను దాటి కుమ్మరకోట్టలు సమీపాన వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి అతి వేగంగా వచ్చిన KA04MX 0053 గల కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నారాయణ తలకు, నడుము భాగానికి తీవ్ర గాయాలయ్యాయి. అలాగే ఎడమ కాలి వేళ్లు విరిగాయి, ప్రమాదం తర్వాత కారు డ్రైవర్ సహా అందులో ఉన్నవారు అక్కడినుంచి పారిపోయారు. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి, తీవ్రంగా గాయపడిన నారాయణను కడప రిమ్స్‌కి తరలించారు. ప్రస్తుతం ఆయన రిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. నారాయణకు భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నట్టు సమాచారం, మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో తిరంగ యాత్ర

జమ్మలమడుగు మేజర్ న్యూస్: పెహల్గామ్ ఉగ్రదాడిలో బలైన భారత పౌరుల ఆత్మకు శాంతి చేకూరేలా వారి కుటుంబాల కన్నీటి నుండి పుట్టిన ఆపరేషన్ సింధూర్ తో పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై భారత్ దాడి చేసి విజయం సాధించిన తరుణంలో భారత త్రివిధ దళాలకు, భారత ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయాలకు సంఘీభావం ప్రకటిస్తూ జమ్మలమడుగు లో జరిగిన తిరంగా యాత్ర లో కూటమి నాయకులతో కలిసి ప్రారంభం జరిగింది. ఈ యాత్ర సంజామల మోటు నుండి మార్కెట్ వద్ద ఉన్న గంగమ్మ దేవాలయం వరకు జరిగింది. ఈ తిరంగ యాత్రలో ప్రభుత్వ విప్, జమ్మలమడుగు నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, కడప పార్లమెంట్ ఎన్డీఏ కూటమి ఇంచార్జ్ శ్రీ సి. భూపేష్ సుబ్బరామిరెడ్డి , జనసేన జమ్మలమడుగు కన్వీనర్ డా౹౹ఎ.నాగార్జున. ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కూటమి నాయకులు, మండల ఇంచార్జ్ లు, అధ్యక్షులు,



కార్యకర్తలు, ప్రజలు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీసీ ఆర్ఎం గోపాల్ రెడ్డి



కడప - మేజర్‌న్యూస్: రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఆదివారం కడప పట్టణంలోని ఆర్టీసీ గెస్ట్ హౌస్ నందు ఆర్టీసీ ఆర్ఎం గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... కడప ఆర్టిసి డిపోలోని సిబ్బంది వర్కర్లు సమన్వయంతో పనిచేసి ఆర్టీసీ అభివృద్ధికి మరింత కృషి చేయాలన్నారు. ఆర్టీసీ అధికారులకు సిబ్బందికి ఎటువంటి సమస్యలున్నా తమకు తెలియజేసి పరిష్కరించుకోవచ్చునని మంత్రివర్యులు ఆయనకు తెలిపారు.

# రోసి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో డిఈ చేతుల మీదుగా సహాయం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణ పరిధిలోని ఉప్పాగు కాలనీ చివరి వీధిలో నివాసముంటున్న మున్ని షాహిన తల్లి కూతుర్ల విషాద గాథ యూట్యూబ్ మీడియా ద్వారా తెలుసుకున్న రోసి వెల్ఫేర్ సొసైటీ వారు ముందుకు వచ్చి ఆ సంస్థ వ్యవస్థాపకులు చింతకుంట కుతుబుద్దీన్ దాతలతో కలిసి వారి ఇంటికి వెళ్లి పలకరించి పూర్తిగా నడవలేని స్థితిలో ఉన్నటువంటి షాహినాకు అవసరమైన గాలిపరుపు, వాష్రూమ్ చైర్, డైపర్స్, ఇంటికి అవసరమైన బియ్యము, సరుకులను, డిఈ ఆబిద్ హుస్సేన్ చేతుల మీదుగా అందించారు. ప్రభుత్వ పింఛన్ కొరకు టిడిపి యువ నాయకులైన బచ్చల ప్రతాప్ దృష్టికి తీసుకొని వెళ్తామని ఆ అమ్మాయికి పెన్షన్ వచ్చేంతవరకు నెల నెల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని ఆయన అన్నారు. అలాగే పిల్లవాడికి స్థానిక అంగన్వాడి స్కూల్లో చేర్పిస్తానని హామీ ఇచ్చారు రోసి వెల్ఫేర్ సొసైటీ వారి చేయూతకు సహాయానికి స్థానికులు తమ హర్షాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో



రచయిత కలందర్, పాలగిరి దావూద్, హుస్సేన్ భాష, సుబ్బు, యానాది కాలనీ వాసులు గాజుల తేజ, ఆ ప్రాంత యువకులు పాల్గొన్నారు.

# కోవ్వొత్తులతో ఎయిడ్స్ పై ర్యాలీ




**కడప టౌన్ - మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ విభాగము ఆధ్వర్యములో కోవ్వొత్తులతో ఎయిడ్స్ పై ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు ప్రారంభించగా, మేము గుర్తుంచు కుంటాము, మేము మాట్లాడుతాము, మేము నడిపిస్తాము అనే నినాదముతో ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయము నుండి స్థానిక ఐటిఐ సర్కిల్ వరకు నిర్వహించారు. ఈ సంధర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ జాతీయ మరియు రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సమస్థ వారు హేచ్.ఐ.వి /ఎయిడ్స్ చట్టము -2017 అమలు చేస్తున్నారని, ఈ చట్టము ద్వారా బాధితులకు న్యాయం జరుగుతుందని, ప్రతి జిల్లాలో ఈ చట్టము అమలు చేయుటకు వైద్యా ఆరోగ్య శాఖలో జిల్లా వైద్యా ఆరోగ్య శాఖా అధికారి అంబుడ్స్ మ్యాన్ లాగా వ్యహరిస్తారని, ఎయిడ్స్ మరియు చట్టము పై అవగాహనా కోసమూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తేలిపినారు. అలాగే జిల్లా లేప్రసి, ఎయిడ్స్ క్షయ నియంత్రణా అధికారి డాక్టర్ సగిలి రవిబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా మే నేల మూడవ ఆదివారము అంతర్జాతీయ ఎయిడ్స్ కోవ్వొత్తుల స్మారక దినము నిర్వహిస్తామని, దీని ముఖ్య ఉద్యేశము ఎవరైతే హేచ్.ఐ.వి/ ఎయిడ్స్ వ్యాధి తో చనిపోయరో వారి ఆత్మకు శాంతి చేకూరాలని, అలాగే ఈ వ్యాధి తో బాధపడుతూ ఉన్నారో వారికి మనోధైర్యాన్ని ఇస్తూ, సమాజములో చిన్నచూపు వివక్ష లేకుండా అవగాహన పేరగాలని, ప్రభుత్వ, ప్రభుత్వేతర అధికారులు, ప్రజల సమన్వయంతో నిర్వహిస్తాం అని చేప్పినారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమామహేశ్వర రావు, డాక్టర్ . శశిభూషణ్ రేడీ, డాక్టర్ ఉబేదుల్లా, మలేరియా అధికారి మనోరమ, జిల్లా సమన్వయం కర్త రమేష్ వైద్యాధికారులు, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్, జిల్లా పాజిటివ్ నేట్ వర్క్ సిబ్బంది, ఏ.ఆర్‌టి కేంద్రము వైద్యులు, ఎయిడ్స్ నివారణా ప్రోగ్రాం కౌన్సిలర్లు, క్షయ నివారణా లేప్రసి సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థల సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏ.ఎన్.ఎమ్ లు, క్షేత్ర స్థాఈ సిబ్బంది, జిల్లా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# తెలుగుదేశం పార్టీని ఇంగ్లీష్ దేశం పార్టీగా మార్చుకోవాలి

## పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ వైసీపీ ప్రభుత్వం జారీ చేసిన జీవో 85 ను తాము అధికారంలోకి వస్తె రద్దు చేస్తామని టిడిపి కూటమి హామీ ఇచ్చిందని అధికారంలోకి వచ్చిన జీవోను రద్దు చేయలేదని కాబట్టి తెలుగు దేశం పార్టీ పేరును ఇంగ్లీష్ దేశం పార్టీ అని మార్చుకుంటే సరిపోతుందని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి కూటమి పాలనలో పాఠశాల విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలని మూడు రకాల పాఠశాలలు వుండడంతో అందరికి సౌకర్యంగా, సౌలభ్యంగా వుండేవని అన్నారు. వైసీపీ పాలనలో శాటిలైట్ ఫౌండేషన్, ఫౌండేషన్ ప్లస్ ఫ్రీ హైస్కూల్, హైస్కూల్, హైస్కూల్ ప్లస్ అని ఆరు రకాల పాఠశాలు పెట్టి అయోమయం చేయడం జరిగిందన్నారు. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక వూడిపోయిందన్నట్లు టిడిపి కూటమి ప్రభుత్వం పాఠశాల విద్యను 9 రకాలుగా విభజించి చీలికలు పేలికలుగా చేసిందని తెలిపారు. హైస్కూళ్ళలో ఉపాధ్యాయ, విద్యార్థుల నిస్పత్తిని 1:40 బదులు 1:53 చేసిన ఫలితంగా 6,428 మంది ఉపాధ్యాయులు మిగులుగా ఉన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో 16347 ఉపాధ్యాయ పోస్టుల మెగా డీఎస్సీ ప్రశ్నార్థకం మారిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం కావ స్తున్నా జీవో 85ను రద్దు చేయకపోగా మరింత పకడ్బందీగా అమలు చేస్తున్నదని చెప్పారు. టిడిపి కూటమి మాట తప్పిందని చెప్పారు. ఎన్టీ ఆర్ ఆత్మ క్షోభిస్తుందని చెప్పారు. ప్రాథమిక పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలని కోరారు. తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ఉన్నత విద్య ప్రవేశాలలో, ఉద్యోగాలలో 3 శాతం అదనపు మార్కులు కలపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో ఉన్నట్లే పాఠశాల విద్యలో 3 రకాల పాఠశాలలు మాత్రమే ఉండాలని కోరారు. ఉన్నత విద్యలో ఉపాధ్యాయుల, విద్యార్థుల నిష్పత్తి 1:40 గా వుండాలని చెప్పారు. మెగా డీఎస్సీని యథాతథంగా నిర్వహించి పాఠశాలలు తెరిచే లోపు ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

# డీఎస్సీ పరీక్ష కేంద్రాల ఏర్పాటుపై కసరత్తు

**గడువుకంటే ముందే పరీక్షలు పూర్తిచేసేలా చర్యలు**
**రోజుకి 40 నుంచి 50 వేలమందికి రెండు విడతల్లో పరీక్షలు**
**ఇప్పటికే ఐయాన్ కేంద్రాలు ఎంపిక..**
**ఇంజినీరింగ్ కళాశాలలూ పరిశీలన**

**కడప ఎద్యుకేషన్ - మేజర్ న్యూస్ :**
మెగా డీఎస్సీ పరీక్షల నిర్వహణకు కడప జిల్లా విద్యాశాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. మే 15వ తేదీతో ఆన్లైన్ అప్లికేషన్ల నమోదు గడువు పూర్తయిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మొత్తం ఎంత మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారన్న డేటా అధికారుల వద్ద ఉండటంతో పరీక్ష కేంద్రాల ఎంపికపై వారు దృష్టి సారించారు. రోజుకి సరాసరి 40 నుంచి 50 వేల మందికి ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో పరీక్షలు నిర్వహించేలా ఆ మేరకు కేంద్రాలను ఎంపిక చేస్తున్నారు. అధికారిక సమాచారం మేరకు.. ఇప్పటి వరకు అన్ని రకాల పరీక్ష కేంద్రాలు నిర్వహిస్తున్న టీసీఎస్ అయాన్ వారితో అధికారులు సంప్రదింపులు జరిపారు. జూన్ 6 తేదీ నుంచి జరగనున్న డీఎస్సీ పరీక్షలకు తమ కేంద్రాలను ఇచ్చేందుకు టీసీఎస్ సంస్థ అంగీకరించింది. ఈ కేంద్రాలతోపాటు.. రాష్ట్రంలోని ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంజినీరింగ్ కళాశాలలో కూడా డీఎస్సీ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే వారితోకూడా సంప్రదింపులు జరిపారని సమాచారం.

**ఇచ్చిన గడువు కంటే ముందే పూర్తి చేస్తారా**

డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి ఎలాంటి డీవియేషన్స్, షెడ్యూల్ మార్పులు లేకుండా అధికారులు ముందుకెళ్తు న్నారు. వారి స్పీడ్ చూస్తుంటే పరీక్షల కోసం ఇచ్చిన 30 రోజుల షెడ్యూల్ కంటే ముందే పూర్తిచేసేలా ఉన్నారు. ఇప్పటికే టీసీఎస్‌అయాన్ కేంద్రాలు ఎంపికచేయగా వాటి సామర్థం రోజుకి సరాసరి 20 వేల మందికి రెండు విడతల్లో పరీక్షలు నిర్వహించగలరు. ఇక వీటితోపాటు ఇంజినీరింగ్ కళాశాలలు అందుబాటులోకి వస్తే మరో 20 నుంచి 30 వేల మందికి ఒకేరోజు పరీక్షలు జరిపే వెసులుబాటు ఉంటుంది. ఈ లెక్కన రోజుకి 40 వేల మంది చొప్పున చూసుకున్నా.. గరిష్టంగా 20 రోజులు కూడా పరీక్షల నిర్వహణకు ఎక్కువే.

**తొలిసారి ఎస్సీ వర్గీకరణతో పోస్టులు**

కూటమి ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ ఈ డీఎస్సీ నోటిఫికేషన్ నుంచే అమలు చేశారు. ఆ మేరకు పోస్టులను ప్రకటించగా.. ఎంత మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అన్నది కూడా అధికారులు తెలియజేశారు. ఎస్సీజీఆర్ 1, జీఆర్ 2, జీఆర్ 3 కింద మూడు కేటగిరీల్లో వరుసగా.. 1848, 45419, 61905 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేశారు. ఇక మొత్తం 16,347 ఉద్యోగాలకు 3,35,401 మంది అభ్యర్థులు వివిధ పోస్టులకు కలిపి 5,77,417 దరఖాస్తులను నమోదు చేశారు. దీని ప్రకారం ఒక్కో పోస్టుకు సరాసరి 35 మంది పోటీ పడనున్నారు. ఆన్లైన్ అప్లికేషన్ల నమోదులో మహిళలు ముందంజలో ఉన్నారు. దాదాపు 2,03,647 మంది మహిళా అభ్యర్థులు, 1,31,754 మంది పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు వచ్చినట్లు ఎస్సీఆర్టీ డైరెక్టర్, డీఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ నెల 30వ తేదీ నాటికి హాల్ టికెట్లు విడుదల చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# యల్లమ్మ తల్లిని దర్శించుకున్న కమలాపురం ఎమ్మెల్యే



చెన్నూరు మేజర్‌న్యూస్ : చెన్నూరులోని కెఓఅర్ కాలనీలో వెలసిన యల్లమ్మ తల్లి జాతర పురస్కరించుకుని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదివారం యల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలల్లో పాల్గొని యల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేను అర్చకులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యేను పూలమాల, శాలువా వేసి సన్మానించారు. ఎమ్మెల్యే వెంట మండల నాయకులు ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# శిల్పారామంలో అలరించిన నృత్యాలు




**కడప, మేజర్‌న్యూస్:** నగర శివారులోని శిల్పారామంలో సాయంత్రం 6:15నుంచి 6.45 గంటల వరకు సాంస్కృతిక కళావేదికపై కమలాపురం చెందిన చదిపిరాల గ్రామవాసు పిల్లలుకు బుజ్జిబాబు మాస్టర్ చేత తర్ఫీదు పొందిన పిల్లలు తమ నైపుణముతో డప్పులు ఎంతో చక్కగా వాయించారు. అనంతరం కడప నగరానికి చెందిన మిను డాన్స్ అకాడమీ శాస్త్రీయ నృత్యాలు, పల్లె జానపద నృత్యాలు, సినీ నృత్యలుతో ప్రేక్షకులు ను అలరించాయి. ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాలన అధికారి ఎస్. కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించారు.

# ఎయిడ్స్ నివారణపై కొవ్వొత్తుల ప్రదర్శన




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో అంతర్జాతీయ ఎయిడ్స్ నివారణపై ఆరోగ్య సిబ్బంది కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. ఆదివారం సాయంత్రం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ శేఖర్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులు పట్టుకొని ఆరోగ్య కార్యకర్తలు మౌన ప్రదర్శన చేపట్టారు. అంతర్జాతీయ ఎయిడ్స్ స్మారక దినాన్ని ప్రతి ఎడాది మే 3వ ఆదివారం జరుపుకోవడం జరుగుతుందని తాళ్ళపల్లె వైద్యులు పృధ్వీ కుమార్ రెడ్డి తెలిపారు. మేము మాట్లాడుతాము - మేము నడిపిస్తాం అనే కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు పట్టుకొని ఆరోగ్య కార్యకర్తలు మౌన ప్రదర్శన చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిస్కిలా, ఐసిటిసి కౌన్సిలర్ ఆంజనేయులు, సూపర్ వైజర్ లక్ష్మి దేవి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పుస్తక పరిచయ సభకి ఆహ్వానం

ఖాజీపేట మేజర్ న్యూస్ ఖాజీపేట మండలం తుడుముల దిన్నే గ్రామానికి చెందిన రచయిత ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి రచించిన 'రామాయణ, భారత, భాగవతాల్లో కొన్ని పాత్రలు' అనే పుస్తక పరిచయ సభను వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో 25-5-25 ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీ రామ కృష్ణ వానప్రస్తాశ్రమం, శ్రీ రామకృష్ణ సేవా సమితి, కడపలో నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం ఖాజీపేట లో విలేఖర్ల సమావేశంలో తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి ఎం విశ్వేశ్వర నాయుడు, సభాధ్యక్షులుగా శ్రీ లక్ష్మీ బాబు ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాబు రెడ్డి, పుస్తక పరిచయ కర్తగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం కార్యవర్గ సభ్యులు డాక్టర్ జి వి సాయి ప్రసాద్,విశిష్ట అతిథులుగా రాయలసీమ గ్రామీణ బ్యాంకు రిటైర్డ్ రీజనల్ మేనేజర్ జీ.వెంకట సుబ్బారెడ్డి, శ్రీ రామకృష్ణ వాన ప్రస్తాశ్రమం కార్యదర్శి జి సుబ్బిరెడ్డి, కోశాధికారి జి శివరామిరెడ్డి,




ఆత్మీయ అతిథులుగా కడప రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి, హిందూ ధర్మం సమాజ ప్రార్ధన దేవాలయాల సంస్థ వైస్ చైర్మన్ కె సోమ కళానాథరెడ్డి విచ్చేస్తున్నారని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం కార్యవర్గ సభ్యులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరా చారి సభను నిర్వహిస్తారని అన్నారు.

# బద్వేల్‌లో ఘనంగా తిరంగా యాత్ర



బద్వేల్‌టౌన్ మేజర్ న్యూస్ స్థానిక బద్వేల్ పట్టణంలో ఆదివారం సాయం త్రం తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహిం చారు ఆపరేషన్ సింధూరం విజయ వంతం గా నిర్వహించినందుకు మన త్రివిధ దళాల కు సంఘీభావంగా ఈ కార్యక్రమాన్ని భార తీయ జనతా పార్టీ తెలుగుదేశం పార్టీ జన సేన పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడిగా నిర్వహిం చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు రంగారెడ్డి భారతీయ జన తా పార్టీ జిల్లా నాయకులు బొమ్మన సుబ్బ రాయుడు జనసేన పార్టీ నాయకులు సురేంద్ర వెంకటసుబ్బయ్య పట్టణ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు పాల్గొన్నారు

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

## - పలు స్మశాన వాటికలకు భూమి పూజ



దువ్వూరు, మేజర్ న్యూస్ : ఎన్నికల ముందు ప్రతి గ్రామంలో స్మశానాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన పుట్టాసుధాకర్ యాదవ్ అందులో భాగంగా ఆదివారం దువ్వూరు మండలం కృష్ణంపల్లె గ్రామం నందు, మండల కేంద్రమైన దువ్వూరు, గుడిపాడు గ్రామాలలో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనుల కోసం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరుఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ స్మశానాల అభివృద్ధికి 5 కోట్ల నిధులు మంజూరు చేపించిన ఎమ్మెల్యే.పైలెట్ ప్రాజెక్టు కింద తొలి దశలో 25 గ్రామాల్లో స్మశాన వాటికల అభివృద్ధి. ఒక్కో స్మశాన వాటిక కు 20 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టేమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తాము అని తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, పట్టణ టిడిపి కన్వీనర్ పాపినేని రాంబాబు, కారపురెడ్డి సంజీవరెడ్డి, టిడిపి నాయకులు రమణయ్య యాదవ్, గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి,శెట్టి నాగరాజు యాదవ్, తహర్ హుస్సేన్, పోలు రామమోహన్ రెడ్డి, పెంచికలపాటి వెంకటసుబ్బయ్య నాయుడు, అందే శ్రీనివాసులు రాయల్, బందే ఖాన్, ఆశీర్వాదం, చింతకుంట మాజీ సర్పంచ్ హుస్సేన్ షా, సంజీవ రాయుడు, పంగా సుబ్బరాయుడు, ఇన్చార్జి ఎంపీడీవో హరికృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీ నారాయణ, పంచాయతీ కార్యదర్శులు, విలేజ్ రెవెన్యూ అధికారులు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులును కల్సిన తెదేపా ఇంచార్జి భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్: జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆదివారం చింత కొమ్మదిన్నె మండలం పబ్బాపురం వద్ద టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీని వాసులు, ఏపీ ఐఐసీ చైర్మన్ రామ రాజుని కలిశారు. ఈ సందర్భంగా మంత్రులు మహా నాడు ఏర్పా ట్లు పరిశీలించారు. అనంతరం ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరగనున్న మహానాడు ఏర్పాట్లపై పల్లాశ్రీనివాస్ అధ్యక్షతన సమా వేశం నిర్వహించారు. మహానాడు నిర్వహణ, విధివిధానా లపై చర్చించారు.

# అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం

పులివెందుల మేజర్ న్యూస్ ఎయిడ్స్ తో మరణించిన వారి ఆత్మ శాంతి కోసం అలాగే హెచ్ ఐ వి తో పోరాడుతూ జీవిస్తున్న వారి కోసం మేమున్నామని భరోసా ఇవ్వాలని నగరిగుట్ట పట్టణ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం సందర్భంగా ఆదివారం పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి నుండి పులివెందుల ఐసీటీసీ విభాగం, సీడీఎస్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ల సంయుక్త ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని నగరిగుట్ట పట్టణ ప్రాథమిక ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ స్నేహ ప్రత్యూష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ బారిన పడి మరణించిన వారి ఆత్మ శాంతి చేకూరాలని అలాగే హెచ్ఐవి వ్యాధితో జీవిస్తున్న వారికి మేమున్నామని భరోసా ఇస్తూ వారి జీవన ప్రమాణాన్ని పెంచేందుకు కృషి చేయవలసిన బాధ్యత మనందరిది అన్నారు. ఈ కార్యక్రమం లో



ఐసీటీసీ, ఎస్‌టీఐ కౌన్సిలర్‌లు వెంకటసుబ్బయ్య, బాదల్ వలి, డీపీఎం సుబ్బారెడ్డి, సీడీఎస్ మేనేజర్ వలి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మరియు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ముందస్తు వర్షాలు

## సేద్యం పనులకు అనుకూలం ఉధృతంగా ప్రవహించిన మడువంక

**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న ముందస్తు వర్షాల వల్ల రైతులకు సేద్యపు పనులకు అనుకూలంగా మారింది భూఉపరితల ద్రోణి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల విస్తారంగావర్షాలు కురుస్తున్నాయి నైరుతి రుతుపవనాలు తాకక మునుపే వర్షాలు కురుస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు గత రాత్రి కురిసిన వర్షం రాజుపాళెంమండలంలో14.6 మిమి వర్షపాతం నమోదయింది.అర్కటవేముల పర్లపాడు ఆ పైతట్టు ప్రాంతంలో కురిసిన వర్షాలకు మడువంక ఉధృతంగా ప్రవహించింది జూన్ మొదటి వారంలో ప్రవేశించే నైరుతి రుతుపవనాలు వల్ల మంచి వర్షాలు కురుస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రాంతంలో ఖరీఫ్ సీజన్ జూలై నెలలో ప్రారంభం అవుతుంది పకృతి కరుణించి మంచి వర్షాలు కురిస్తే రైతులకు ప్రయోజనం కలుగుతుంది గత ఏడాది ఖరీఫ్ సీజన్ రైతులకు సరైన వర్షాలు లేక నిరాశపరిచింది దీర్ఘకాలిక పంటల కన్నా ఆరుతడి పంటలపై రైతులు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు ఖరీఫ్ లో పత్తి పంట సాగు గణనీయంగా తగ్గుముఖం పట్టి ఆరుతడి పంటలైన మినుము రబీలో శనగ పంట వేల ఎకరాల్లో సాగు అయింది.

# ఆపరేషన్ సింధూర్ విజయ ర్యాలీ యాత్ర




సింహాద్రిపురం మేజర్ న్యూస్ భారతదేశంలో ఉగ్రవాదులు చేసిన అఘాయిత్యాలకు ప్రతీకారంగా భారత సైన్యం పాకిస్తాన్ ఉగ్రవాదమ్ పై చేసిన ధర్మ దండయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు ఆనంద సంబరాలతో భారతదేశం మొత్తం మునిగిపోతుంది. మహిళలతో పాకిస్తాన్ ఓడించారని భారత దేశ ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఇందులో భాగంగా సింహాద్రిపురం మండల కేంద్రం గా జై జవాన్ జై కిసాన్ నినాదాలతో ఆనందాలతో ర్యాలీ జరిగినది. ర్యాలీలో భాగంగా వంగల శశి భూషణ్ రెడ్డి ఈ కార్యక్రమంలో భాగంగా దేశ సైనిక విభాగం ను గౌరవిస్తూ వారు చేసిన సాహసాలకు త్యాగాలకు కృతజ్ఞతలు తెలియచేశారు. ముఖ్యంగా సైనిక విభాగంలో మహిళలతో యుద్ధం జరపడం ఇదే మొదటిసారి అది మన ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోడీ తోనే సాధ్యమని గర్వించారు. మహిళలను మహిళా సైనికులు చేసిన సాహసాలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సైన్యంలో మరణించిన మురళి నాయక్ లాంటి సైనికులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సింహాద్రిపురంలో మీసేవ లక్ష్మీనారాయణ రెడ్డి బిజెపి మండలాధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి , రిటైర్డ్ ఆర్మీ అధికారులు అనేకమంది యువకులు మరియు పులివెందుల నుండి భాను ప్రకాష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# 31న చలో సంగమేశ్వరం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## గంజికుంట నాగరాజు, చాగంరెడ్డి వీరనారాయణరెడ్డి



దువ్వూరు, మేజర్ న్యూస్ : సిద్దేశ్వరం అలుగు కోసం ఈనెల 31 వ తారీఖున చలో సంగమేశ్వరం కార్యక్రమానికి రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు, కడప జిల్లా రైతు సంఘాల సమన్వయ సమైక్య జిల్లా అధ్యక్షులు చాగంరెడ్డి వీరనారాయణరెడ్డి లు పేర్కొన్నారు. మండలకేంద్రమైన దువ్వూరులో ధాన్యం నిల్వ ఉంచే గోడౌన్ల నందు రైతు, కూలీలతో కలిసి కరపత్రల ఆవిష్కరణలో గంజికుంట నాగరాజు, చాగంరెడ్డి వీరనారాయణరెడ్డిలు పిలుపు. రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మే నెల 31న సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన తొమ్మిదో వార్షికోత్సవ సంగమేశ్వర సభను జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు, వీరనారాయణరెడ్డి లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అంటే అమరావతి, పోలవరం కాదు అందరి ప్రదేశ్ అంటూ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలను అమలు చేయడంతో పాటు రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ, పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు త్రాగునీరు అందించాలని, మైదుకూరులో మూతపడిన దాణా పరిశ్రమతో పాటు విజయ పాల డైరీ నీ మళ్లీ తెరిపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ,అలాగే చెన్నూరు చక్కెర పరిశ్రమతో పాటు పొద్దుటూరు పాల కేంద్రాన్ని తిరిగి యధావిధిగా కొనసాగించాలని, కడపలో ఎర్రచందన ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, రాయలసీమ వ్యాప్తంగా మూతపడిన పరిశ్రమలను తెరిపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా రాయలసీమ త్రాగునీరు సాగునీటికే పరిమితం చేయాలని కృష్ణానది యాజమాన్య కర్నూల్లో ఏర్పాటు చేయాలని , 1500 కోట్ల నిధులతో వచ్చే ఖరీఫ్ కు పది లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేపట్టాలని , ఉండ్రేవుల తుంగభద్రా జవు సమాంతర కాలువ వేదవతి ఎత్తిపోతల ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని, శ్రీశైలం రిజర్వాయర్ జీవితకాలం పెంచడానికి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం కై మే నెల 31న సంగమేశ్వరం దగ్గర జరగబోయే భారీ బహిరంగ సభకు ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, యువకులు, కవులు, రచయితలు మేధావులు ,రైతులు ,కార్మికులు తోపాటు సాధారణ ప్రజానీకం పాల్గొని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునివ్వడం. కార్యక్రమంలో మల్లికార్జున్ ,కృష్ణారెడ్డి భాస్కర్ ,కూలీలు, కార్మికులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

## ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివ నారాయణ డిమాండ్



జమ్మలమడుగు మేజర్ న్యూస్: నిషేధిత జాబితాలోని భూములను ఫ్రీ హోల్డ్ లో ఉంచి అక్రమాలకు పాల్పడిన జిల్లాకు చెందిన తహసిల్దార్లకు రాష్ట్ర ప్రభుత్వం నోటీసు జారీ చేసిన సందర్భంలో నోటీసులు ఇచ్చి వదిలేయడం కాకుండా సమగ్ర విచారణ జరిపి సంబంధిత తహసిల్దార్ లను ఉద్యోగాల నుండి శాశ్వతంగా తొలగించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరణాల శివ నారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం జమ్మలమడుగులో స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయంలో తెచ్చిన రిసర్వే ఫ్రీ హోల్డ్ ల్యాండ్ టైటిల్ యాక్ట్ ద్వారా రాష్ట్రంలో భూములను వైకాపా సన్నిహితులు కొట్టేసి శాశ్వత చట్ట బద్ధత కల్పించాలని కుట్రలను ప్రజలు ఎన్నికల్లో చిత్తు చేశారని తెలిపారు. జిల్లాలో జరిగిన అక్రమాలకు సంబంధించి 13 మంది తహసిల్దారులకు సోకాజ్ నోటీసులు జారీ చేయడానికి స్వాగతిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి చూడటం కాకుండా వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అంతేకాకుండా జరిగినటువంటి అక్రమాలపై సిట్ ద్వారా విచారణ జరిపి నిషేధిత దాతలు ఉన్న భూములు ఫ్రీ హోలీలో అక్రమాలకు పాల్పడిన జిల్లాకు చెందిన తహసిల్దార్లను ఉద్యోగాలను శాశ్వతంగా తొలగించి వారిపై క్రిములు కేసు నమోదు చేయాలని కోరారు.సమావేశంలో నాయకులు దాసు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ఖాజీపేట మేజర్ న్యూస్ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఖాజీపేట మండలం తవ్వారిపల్లె గ్రామం నందు శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేసినట్లుగా పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఉత్సవాలలో భాగంగా 22వ తేదీ గురువారం అర్చకులు లక్ష్మీ మధుసూధన శర్మ ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటలకు పంచామృత అభిషేకము ఎనిమిది గంటలకు ప్రత్యేక పూల అలంకరణ తొమ్మిది గంటలకు తీర్థ ప్రసాద వితరణ పది గంటలకు నవగ్రహ పూజ గణపతి హెూ మము సాయంత్రం ఏడు గంటలకు స్వామి వారి గ్రామోత్సవం ఉండు నని, మధ్యాహ్నం పన్నెండు గంటల నుండి అన్నదాన కార్య క్రమం ఏర్పాటు చేశామని



సాయంత్రం ఏడు గంటలకు గ్రామోత్సవం ఉండు నని కమిటీ ఛైర్మన్ సందుల నాగ శివారెడ్డి తెలియ జేశారు. గురువారం ఉదయం ఏడుగంటల నుండి సేద్యపు ఎద్దులకు బండలాగుడు పోటీ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోటీలో గెలుపొందిన వృషభరాజము లకు మొదటి బహుమతిగా రూ40 వేలు, రెండవ బహు మతిగా రూ.30వేలు, మూడవ బహుమతిగా రూ. 20వేలు, నాలుగవ బహుమతిగా రూ.10వేలు, ఐదవ బహుమతిగా రూ.8 వేలు, ఆరవ బహుమతిగా రూ.5 వేలు, ఏడవ బహుమతిగా రూ.3వేలు ఎనిమిదవ బహుమతిగా రూ.2వేలు అందజేయనున్నట్లు కమిటీ వారు తెలిపారు. విలేఖర్ల సమావేశంలో ఆలయ కమిటీ ఛైర్మన్ సందుల శివానంద రెడ్డి , కార్యవర్గ సభ్యులు తిప్పిరెడ్డి వీరారెడ్డి, తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, చిన్న వీరన్న, ములపాక నరసింహారెడ్డి, జంపన శేషారెడ్డి, సందుల నాగిరెడ్డి, కాటయ్య గారి రామచంద్రారెడ్డి, సందుల రామిరెడ్డి పాల్గొన్నారు

# మొమ్మెల మునిబాబుకి పిహెచ్డి డాక్టరేట్



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ మొమ్మెల.ముని బాబుకి జె. ఎన్టియు అనంతపూర్ పద్నాలుగవ స్నాతకోత్సవంలొ వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా ఒరిజినల్ పిహెచ్డి. డాక్టరేట్ అందుకున్నారు. పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం కామ సముద్రం గ్రామానికి చెందిన ముమ్మెల నాగమ్మ, చిన్న మునెయ్య కుమారుడు మునిబాబు ఇడుపుల పాయ ట్రిపుల్ ఐటిలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న మొమ్మెల మునిబాబు జెఎన్టియు. అనంతపూర్లో వీడియో ట్రాన్స్మిషన్ స్కీమ్స్ టు ఇంప్రూవ్ క్వాలిటీ ఆఫ్ సర్వీస్ ఇన్ వైర్ లెస్ నెట్ వర్క్ నందు పరిశోధనను జె.ఎన్.టి.యు అనంతపూర్ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం లో పని చేస్తున్న ప్రొఫెసర్ పాకనాటి చెన్నారెడ్డి మరియు కర్నూలు జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్గా పని చేస్తున్న రాచపూడి ప్రవీణ్ శ్యామ్ సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల పిహెచ్డి పూర్తి చేశారు. జెఎన్టియు. అనంతపూర్లో ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన పద్నాలుగవ స్నాతకోత్సవంలొ వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా ఒరిజినల్ పిహెచ్డి. డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటి లోని డైరెక్టర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్. పెనుకొండ రవి కుమార్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభా గాధిపతి డాక్టర్. సి.హెచ్. రత్నకుమారి అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు, స్వగ్రామమైన కామసముద్రం గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు ముమ్మెల. మునిబాబుకి వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా ఒరిజినల్ పిహెచ్డి. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

# గోపవరం పంచాయతీ కార్యాలయం వద్ద నిషేధాజ్ఞలు

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మండలంలోని గోపవరం పంచాయతీ ఉప సర్పంచి ఎన్నిక సందర్భంగా గోప వరం పంచాయతీ కార్యాలయం వద్ద నిషేధాజ్ఞలు అమలులో వుంటాయని డీఎస్పీ పూతి భావన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గోపవరం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక సంధర్భంగా ఎన్నిక జరిగే గోపవరం గ్రామ సచివాలయానికి 100 మీటర్ల వరకు సెక్షన్ 163 భారత నాగరిక్ సురక్షా సంహిత (144 సి ఆర్ పిసి) మేరకు నిషేధాజ్ఞలు అమలులో వుంటాయని వివరించారు. ప్రజలు గుంపులు, గుంపులుగా నలుగురికి మించి గుమికూడరాదని సూచించారు. చిన్న, పెద్ద వ్యాపారస్తులు తమ దుకాణాలను ఉదయం 7 గంటల నుండి ఎన్నిక ప్రక్రియ పూర్తి అయ్యే వరకు మూసి వుంచి, శాంతి భద్రతల నిర్వహణకు సహకరించాలని కోరారు.



# దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడి ఆమానుషం

## హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్‌రావు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా అయిన చంద్రగిరి లో ఒక కళాశాలలో బీటెక్ చదువుతున్న జేమ్స్ అనే దళిత విద్యా ర్థిని అదే కళాశాలలో చదువుతున్న జూని యర్ విద్యార్థి అగ్రకులస్తుడు జేమ్స్‌ను పదేపదే కులం పేరుతో దూషిస్తూ అతని బంధించి హింసించి అండర్ వేర్ ( డ్రాయర్ ) ను నోట్లో పెట్టి పిడి గుద్దులు గుద్ది నోట్లో మూత్రం పోసి లాడ్జికి తీసుకువెళ్లి అనేక రకాలుగా ఇబ్బంది పెట్టిన అగ్రకుల విద్యార్థిని కఠినంగా శిక్షించాలన్నారు. అలాగే సమాజంలో ఇటువంటి సంఘటనలు మరలా పునరావృత్తం కాకుండా అగ్రకుల విద్యార్థిని శిక్షించి దళిత విద్యార్థి జేమ్స్ న్యాయం చేయాలని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా గంగమ్మ తల్లి దేవస్థాన ప్రతిష్టాపన కార్యక్రమం

## ప్రత్యేక పూజలలో వైసిపి నాయకులు

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వైఎస్ చిన్నకొండారెడ్డి రజక కాలనీ యందు నూతనంగా వైయస్ కుటింబీకుల ఆశీస్సులతో 35 లక్షల రూపాయలతో నిర్మించిన గంగమ్మ తల్లి దేవస్థాన ప్రతిష్ట కార్యక్రమం కనులవిందుగా జరిగింది, ఈ పూజ కార్యక్రమాలను వేద పండితులు రామకుమార్ దీక్షితుల వారి మంత్రోచ్ఛరణ తో నిర్వహించగా ఆలయ నిర్వహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన వైయస్ మనోహర్ రెడ్డి కి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, గ్రామస్తుల అందరూ హెూమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, మాజీ రాష్ట్ర డైరెక్టర్ హేల్ గంగాధర్ రెడ్డి, వైఎస్సార్సీపీ పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్, వైసీపీ సీనియర్ నాయకులు కోడి రమణ, గుణకనపల్లి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు,



తదనంతరం పిఎమ్మార్ కన్స్ట్రక్షన్ అధినేత మహేశ్వర్ రెడ్డి కుమారుడు తేజా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తాదులు పాల్గొన్నారు.

## 22వతేది 300 బైకులతో ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా తిరంగ్ ర్యాలీ బైక్

### బిజెపి నాయకులు అరవేటి హరికృష్ణ , అమ్మి రెడ్డి రాజగోపాల్ రెడ్డి

దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన దువ్వూరులో హనుమాన్ జయంతి పురస్కరించుకుని 22వ తేదీ గురువారం మూడు వందలు బైకులతో తిరంగ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు బిజెపి నాయకులు అరవేటి హరికృష్ణ, అమ్మిరెడ్డి రాజ గోపాల్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ దువ్వూరులో భారత ప్రభుత్వం ఉగ్రవాదులను ఏరిపారివేయడమే లక్ష్యంగా పాకిస్తాన్ దేశం మీద చెప్పట్టిన మహోన్నత కార్యక్రమం ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం, ప్రధాని నరేంద్ర మోడీజీ సమర్థవంతగా త్రివిధ దళాల సమన్వయ ముతో విజయవంతంగా పూర్తి చేయడంతో ఇందుకు మద్దతుగా, సంఘీ భావంగా దేశ వ్యాప్తంగా ప్రజలు సంబరాలు, వేడుకలు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రమైన దువ్వూరులో ఆరవేటి హరి కృష్ణ, అమ్మిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తదితరుల సమన్వయ ముతో సుమారు 300 వందల బైకులతో భారీ ర్యాలీ ఏర్పాట్లు చేస్తు న్నారు. ఈ మేరకు కరపత్రాల ద్వారా పార్టీలకు, వర్గాలకు, మతాలకు అతీతంగా అందరిని కలుపు కొని ఈ తిరంగ్ ర్యాలీ కార్యక్రమం జరుగుతుందని హరికృష్ణ తెలిపారు. యువత ఈ కార్యక్రమం పట్ల ఉత్సాహంతో ఉరకలు వేస్తుంది. పెద్దఎత్తున ఈ బైక్ తిరంగ్ ర్యాలీ లో పాల్గనాలని తెలిపారు

## దేశభద్రతలో ప్రజల భాగస్వామ్యం కావాలి

### పులివెందులలో జరగబోయే తిరంగా యాత్రను జయప్రదం చేయండి

### బీజేపీ స్టేట్ మార్క ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి

పులివెందుల మేజర్ న్యూస్ పహల్గమ్ ఉగ్రదాడికి ప్రతి చర్యగా భారత భూమి పై దాడి చేస్తే పర్యావసానం ఎలా ఉంటుందో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌లోని 11 ఉగ్రస్థావరాలను ఆపరేషన్ సింధూర్ ద్వారా ధ్వంసం చేసి, ముఖ్యమైన ఉగ్రవాదులను అంతమొందించి మన సైనిక శక్తిని ప్రపంచానికి తెలియ చేశాం. ఇది మన త్రివిధ దళాలు సాధించిన ఘనవిజయం. ఈ విజయం మన సైనికుల వీరత్వానికి, మన దేశ శక్తి సామర్థ్యాలకు నిద ర్శనం అని, ఈ సందర్భంగా సైనికులకు, దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి సంఘీ భావం తెలియజేస్తూ హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం అనగా 19.05. 2025న సాయంత్రం 5:00గంట లకు పులి వెందులలోని అంబేద్కర్ సర్కిల్ దగ్గర్నుంచి పూల అంగళ్ళ సర్కిల్ వరకు దేశ భద్రతలు ప్రజల



భాగస్వామ్యం పేరుతో జరిగే తిరంగా యాత్ర లో మువ్వన్నెల జాతీయ జెండా చేతబట్టి నియోజకవర్గంలోని పౌరులం దరూ పార్టీల కతీతంగా స్వచ్ఛందంగా పాల్గొని ఈ కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని శశిభూషణ్ రెడ్డి విన్నవిస్తూ పిలుపునిచ్చారు

## జనసేన పార్టీ కార్యకర్తలకు క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం జనసేన పార్టీలో సభ్యత నమోదు చేసుకున్న వారికి కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సెంట్రల్ జనసేన పార్టీ ఆఫీస్ నుంచి నాయకులు వచ్చి క్రియా వాలంటీర్లకు కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు జనసేన పార్టీ కార్యకర్తలు మంచాల సంజీవ్, రామారావు, రామాజీ ప్రసాద్, మాదాసు మురళి, బాబ్జి, సుంకర మురళి, భాష, మధు, రాము, కేశవ తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లి కుమార్తెకు తాళిబొట్టు అందించిన అమర్నాథ్ రెడ్డి

దువ్వూరు, మేజర్ న్యూస్ : అఖిల భారత రెడ్డి సంఘం జిల్లా నాయకులు అమరనాథ్ రెడ్డి దంపతులు ఉచితంగా తాళి బొట్టు వితరణ అందజేశారు. ఆదివారం దువ్వూరు మండల పరిధిలోని నేలటూరు గ్రామానికి చెందిన చిన్న కాటిగాళ్ల కాటయ్య కుమారుని వివాహంలో పెండ్లి కుమార్తె కు నేలటూరు గ్రామానికి చెందిన బంగారు షాపు ఓనర్, అఖిల భారత రెడ్డి సంఘం జిల్లా నాయకులు పొలిమేర అమ ర్నాథ్ రెడ్డి ధర్మపత్ని పొలిమేర గీతాదేవి ఉచితంగా బంగారు తాళిబొట్టు అంద జేశారు. ఇందుకు చిన్న కాటిగాల్ల కాటయ్య, జయంతి కుమా రుని వివాహం సందర్భంగా పొలిమేర అమ ర్నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు బంగారు తాళి బొట్టు వితరణ చేశారు కాటయ్య కుటుంబ సభ్యులు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## చింత చిగురుతో చింతలేని ఆరోగ్యం

### ఆయుర్వేదంలో చింత చిగురును ఔషధంగా ఉపయోగిస్తారు





దువ్వూరు, మేజర్‌న్యూస్ : వర్షాలు పడ్డాయి అంటే చింత చెట్లు చిగురిస్తాయి ఈ చింత చిగురును గ్రామీణ ప్రాంతాలవారు చింత చెట్లు ఎక్కి చింతచిగురు కోసి పట్టణాలకు తీసుకువెళ్లి అమ్ము కుంటారు. పూర్వం కాలంలో చింతచిగురు పెద్దలు కొనే వారు కాదు, పండించిన ధాన్యం గింజలు వారికి పెడితే వారు చింతచిగురు పెట్టేవారు. కాలక్రమేనా చింత చెట్లు తగ్గిపోతూ రావడంతో చింతచిగురుకు డిమాండ్ పెరిగి పోయింది. డిమాండ్ పెరగడంతో గింజలకు చింతచిగురు పెట్టకుండా డబ్బులకు ఐదు రూపాయల నుండి, పది రూపాయలకు చింతచిగురు పెట్టేవారు. ఇప్పుడు చింత చిగురు కొనాలంటే 20 రూపాయలు పెట్టి కొను గోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షాలు పడితే చింత చెట్టు చిగురించడంతో చింత చిగురుకు పట్టణాలలో భలే గిరాకి ఉంది. ఈ చింతచిగురులో విటమిన్. సి ఇతర ఖనిజాలు ఉండ డంవల్ల రోద నిరోధక శక్తిని పెంచుతుంది. ఈ చింతచిగురు పప్పు వేసుకొని తింటూ ఉంటే ఆ కథ వేరు అబ్బా అని పెద్దలు అంటుండే వారు. అలాగే చింత చిగురు పులుసు, చింతచిగురు కారం, మరికొందరు చింతచిగురును చేపల కూరలో, చికెన్ కూరలో కూడా వేసుకుంటారు. చింత చిగురును ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తారు. కాలక్రమమైన చింతమానులు కనిపించకుండా పోవడంతో ఇప్పుడు ఉన్న పిల్లలకు చింతచిగురు అంటే ఏమిటో తెలియ కుండా పోయిన పరిస్థితి నెలకొంది. చింతచిగురుతో చింతలేని ఆరోగ్యమని మన పూర్వీకులు చెప్పేవారు. చింతచిగురు వంటలో రుచికి కాదు ఆరోగ్యానికి ఎంతో మేల ని, సీజన్ వ్యాధులకు ఈ చింతచిగురు ఎంత దోహదపడుతుందని పెద్దలు చెప్పేవారు. చింతచిగురులో రోగ నిరోధక శక్తిని పెంచే ఔషధ గుణాలు ఎన్నో ఉన్నాయని చెప్పేవారు. దగ్గు, జలుబు,లాంటివి శరీరంలో ఇన్ఫెక్షన్ కాకుండా ఈ చింతచిగురు ఎంతో దోహదపడుతుంది. ఈ చింతచిగురులో ఐరన్ శాతం ఎంతో. సమృద్ధిగా ఉంటుందని, మధుమేహం, కీళ్ల, నొప్పులు కాళ్ల నొప్పులు, వాపులు ఉన్నవారికి ఈ చింత జిగురు ఎంతో దోహదపడుతుందని పెద్దలు చెప్పేవారు.చింత చిగురు తినడం వల్ల మహిళలకు నెలసరి సమయంలో వచ్చే సమస్యలకు ఈ చింతచిగురు ఎంతో దోహదప డుతుందని చెప్పవచ్చు, వచ్చకామెర్లతో బాధపడే వారికి ఈ చింతచిగురు ఔషధములు గా పనిచేస్తుంది. ఏదైనా పూర్వపు కాలపు పద్ధతులు పాటిస్తే ఆరోగ్యం నిలకడగా ఉంటుందని ఇప్పటికీ గ్రామీణ ప్రాంత ప్రజలు చాలా మంది అంటుంటారు.

## సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

కడప - మేజర్‌న్యూస్ : పాలక ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై,జిల్లా సమగ్ర అభివృద్ధి సాధన లక్ష్యంగా జులై 21 నుండి 23 వరకు బద్వేల్ లో జరగనున్న సిపిఐ 25వ జిల్లా మహాసభల ఇప్పటికే ప్రధానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆదివారం స్థానిక ఎన్జీవో హోం లో వి వీరశేఖర్ అధ్యక్షతన జరిగిన సిపిఐ జిల్లా మహాసభల ఆహ్వాన సంఘ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించి 2025 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని శత జయంతి ఉత్సవాలు నిర్వహించుకోబోతున్నది. నాటి నుండి నేటి వరకూ దేశ సమైక్యత, సమగ్రత కోసం సమరశీల పోరాటాం చేస్తూనే ఉన్నది. దేశ స్వాతంత్ర్యం కోసం మీరట్, పెషావర్ కుట్రకేసులు, నిర్బంధాలను, నేషేదాలను, అరెస్టులు, జైలు, తుపాకీ తూటాలను, ఉరికంభాలను లెక్కచేయకుండా జనంలో పోరాటం, జైలులో పోరాటం చేసి రవి అస్తమించని సామ్రాజ్యవాద బ్రిటీష్ పాలకులనుండి దేశాన్ని విముక్తి చేయడంలో అగ్రభాగాన నిలిచింది. భూమికోసం, భుక్తికోసం, విముక్తి కోసం తెలంగాణా సాయుధపోరాటం, పున్నప్రవాయిలార్, తెబాగా ఉద్యమం చేపట్టి పేదలకు భూమి పంపిణీ చేయడంలో ఎందరో వీరుల ప్రాణత్యాగాలు అజరామరమైనది. బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు, భూ సంస్కరణ చట్టం సాధించింది. కార్మికుల పనిగంటలు, కనీసవేతన చట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, ఆహార భద్రతా చట్టం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించింది. విద్యారంగ సమస్యలపై, నిరుద్యోగ సమస్యపై, దళిత, గిరిజన, మహిళలు, మైనారిటీల సమస్యలపై, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకోసం, వ్యవసాయరంగ పరిరక్షణ కోసం, ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి సాధన కోసం పోరు సాగిస్తున్నది. సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ.. జిల్లాలో విస్తారంగా లభ్యమయ్యే ఖనిజనిక్షేపాలు ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే వంద సంవత్సరాలకు సరిపడు ముడిసరుకు అందుబాటులో ఉన్నదని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రత్యక్షంగా 25వేల మందికి, పరోక్షంగా 1లక్ష మందికి ఉ ద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే కడప ఉక్కుఫ్యాక్టరీ స్థాపన పాలక ప్రభుత్వాల ఎన్నికల హామీలుగా మిగిలాయి తప్ప ఆచరణలో నిర్మాణం జరగడం లేదు. సమావేశంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు రమణారెడ్డి, సంఘమిత్ర చైర్మన్ సొర్దల పెంచలయ్య, కడప బద్వేలు సిపిఐ పట్టణ కార్యదర్శులు వెంకట శివ. పి. బాలు.పి.చంద్రశేఖర్ యాదవ్. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు పిచ్చయ్య, గురుమూర్తి. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.నాగ సుబ్బారెడ్డి, పి చంద్రశేఖర్. పి. సుబ్బారాయుడు జి. వలరాజు. ఎమ్.వి. సుబ్బారెడ్డి. జి వేణుగోపాల్. కే.సి. బాదుల్లా. విజయలక్ష్మి. శ్రీరాములు.సి. సుబ్రమణ్యం. వెంకట్రాముడు. శివరాం. నాయకులు మస్తాన్. రవికుమార్ పడిగే వెంకటరమణ పి.వి రమణ ఇమ్మానియేల్ రవికుమార్. జాకోబ్ ,పెంచలయ్య విజయమ్మ పొంగూరు నాగరాజు రామసుబ్బారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వివాహంతో సంబంధం లేకుండా రేషన్ కార్డులు అందించాలి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: దివ్యాంగులకు వివాహం తో సంబంధం లేకుండా ప్రత్యేకంగా వారికి కుటుంబం సరఫరాల పౌర సరఫరాల శాఖ రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాం గుల సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ షాకీర్ హుస్సేన్ కోరారు. వయసుతో సంబంధం లేకుం డా ఒంటరి దివ్యాంగులకు కూడా అంత్యోదయ సింగల్ రేషన్ కార్డు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్న నేపథ్యం లో దివ్యాంగులకు ఈ రకమైన అవకాశం ప్రత్యేకంగా కంప్యూటర్లో కల్పించాల న్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచన చేసి వెంటనే ప్రత్యేక ఆదేశాలు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం ఈ రకమైన నిర్ణయం తీసుకుంటే ఎందరో దివ్యాంగులకు జీవన భృతి ఏర్పడుతుందన్నారు.

సూర్య www.suryaa.com

KADAPA కడప జిల్లా

19- 05 - 2025 సోమవారం

మహానాడు మన నియోజకవర్గంలోనే

# మినీ మహానాడులో - వర్షంలో కూడా కదలని కార్యకర్తలు

## ప్రతి కార్యకర్తకు ఆహ్వానం - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి







కమలాపురం మేజర్ న్యూస్

కార్యకర్తల కృషి మన విజయం అందరికీ అండగా ఉంటామని మినీ మహానాడు కార్యక్రమంలో కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసినందుకు జవాన్లకు మద్దతుగా జాతీయ జెండా చేత పట్టుకొని కమలాపురం మూడు రోడ్ల కూడలి నుంచి జై జవాన్ అంటూ రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, రాష్ట్ర అజ్వార్వార్ మనోహర్ నాయుడుతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, అనంతరం టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మినీ మహానాడులో పాల్గొని వారు మాట్లాడుతూ మహానాడు కార్యక్రమాన్ని మన జిల్లాలో మన నియోజకవర్గంలో నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ మనపై నమ్మకంతో పెద్ద భారం పెట్టారని అది మన బాధ్యతగా మన పైన నమ్మకం ఉంచినందుకు సంతోషిస్తూ ఆ నమ్మకాన్ని మనందరం కలిసి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు, ఈనెల 27 28 29 తేదీలలో మన కమలాపురం నియోజకవర్గంలో మహానాడు జరబోతుంది రాష్ట్ర పండుగ మనందరి పండుగ ఆ పండుగను విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున మన నియోజకవర్గం నుండి ప్రతి కార్యకర్త రావాలని కోరారు, ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నాం అని తెలిపారు, ఇంత వర్షం పడుతున్న మీరందరూ కూడా కదలకుండా కూర్చుని కార్యక్రమాన్ని ఇది మాది మనది అని తలచి విజయవంతం చేస్తున్నారు మీ అందరికీ కృతజ్ఞతలు అన్నారు, మహానాడు కార్యక్రమాన్ని రాయలసీమ జిల్లాలలో కడప జిల్లాలోనే నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించగా చివరికి మన నియో జకవర్గ కమలాపురంలోని స్థలం పెట్టి అక్కడే జరపాలని నిర్ణయించడం జరిగిందనారు, ఒకపక్క గొప్పగానే ఉన్న ఇంకోపక్క బాధ్యత కూడా పెట్టినారు, ఇంత పెద్ద బాధ్యత పెట్టడానికి కారణం ఎప్పుడు కమలాపురంలో ప్రోగ్రాం పెట్టిన ఇంతవరకు అంటే మనం 2009 ఈ పార్టీలో చేరినప్పుడు నుంచి కూడా ఎన్ని కార్యక్రమాలు పెట్టినా కూడా అన్ని కార్యక్రమాలను విజయవంతం చేశామని తెలిపారు, మహానాడు కార్యక్రమాన్ని కూడా మన నియోజకవర్గంలో పెద్దగా స్టే ఏర్పాటు భోజనాల ఏర్పాటు కార్యక్రమాన్ని కడప ఎమ్మెల్యే తో పాటు మన నియోజకవర్గంలోని అప్పజెప్పారని ఈ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు, ఆ నమ్మకాన్ని నిలుపుకునే అవకాశం వచ్చిందని ప్రతి ఒక్కరూ కష్టపడి మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహానాడు కార్యక్రమం ఈసారి మన విజయ వంతం చేస్తే మన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు ఇప్పించుకునేందుకు అవకాశం ఉందని ఈ అవకాశాన్ని మనం కచ్చితంగా వినియోగించుకోవాలని కోరారు, సూపర్ సిక్స్ పథకాలపై మళ్లీ మహానాడులో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వివరిస్తారన్నారు. మనపై ఉంచిన ఈ బాధ్యతను మనందరం కలిసి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# వైభవంగా యల్లమ్మ జాతర

## ప్రశాంతంగా ముగిసిన యల్లమ్మ జాతర

## ఆకట్టుకున్న భరతనాట్యం, కోలాటం



చెన్నూరు మేజర్ న్యూస్: మండలంలోని చెన్నూరు కెఓఆర్ కాలనీలో వెలసిన శ్రీ యల్లమ్మ తల్లి జాతర ఆదివారం వైభవంగా ముగిసింది. ఆదివారం ఉదయం భక్తులు బోనాలతో తరలివచ్చి అమ్మ వారికి నైవేద్యం సమర్పించి జంతు బలులు ఇచ్చి తమ మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం యలమ్మ తల్లిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే సాయంత్రం చెన్నూరు బ్రాహ్మణ వీధిలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుంచి పోతులూరు స్వామి ప్రతిమను డప్పు వాయుధ్యాలు నడుమ యువత కేరింతలతో, పెద్దల కర్రసాము,అగ్ని విన్యాసాలు చేస్తూ పోతురాజు స్వామిని పురవీధుల గుండా కెఓ అర్ కాలనీ వరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. యల్లమ్మ జాతరను చూసేందుకు చెన్నూరు నుంచే కాకుండా చుట్టూ పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి యల్లమ్మతల్లిని దర్శించుకున్నారు. యల్లమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చిన్నారుల కోలాటం నృత్యం, కోలాటం భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాతర కమిటీ వారు చలువ పందిర్లు,క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. గ్రామోత్సవంలో ఎక్కడ ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# యల్లమ్మ తల్లిని దర్శించుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు



చెన్నూరు మేజర్ న్యూస్ : చెన్నూరులోని కెఓఅర్ కాలనీలో వెలసిన యల్లమ్మ తల్లి జాతర పురస్కరించుకుని వైసీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి ఆదివారం యల్లమ్మ తల్లిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలల్లో పాల్గొని తీర్తప్రసాదా లు స్వీకరించారు. ఆలయానికి విచ్చే సిన వైసీపీ అధ్యక్షుడిని అర్చకులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా వేసి సన్మానించారు. ఆయన వెంట వైసీపీ మండల నాయకులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# నేటి నుంచి అభయ ఆంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట

కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండలంలోని కలసపాడు గ్రామంలో పురాతన ఆలయము జీర్ణోద్ధరణ గావించబడిన శ్రీ ఆంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్టా శిఖర కలశ ప్రతిష్ట కుంకుమభిషేక మహోత్సవము జరుగునని కలసపాడు గ్రామ ప్రజలు తెలియజేశారు నేటి నుంచి ఈనెల 22వ తేదీ వరకు జరుగునని తెలియజేశారు నేడు గంగా యమునా గణపతి పూజ నవగ్రహ మండల ఆరాధన 20వ తేదీన ధ్వజ ప్రతిష్ట సీతారాముల కల్యాణము 21న అన్నదానము మరియు బండలాగుడు పోటీలు జరుగునని అదేవిధంగా 22న హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు ఉంటాయని పూజారి వారణాసి రమణయ్య సుబ్బారావు తెలియజేశారు

# పెహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా తిరంగాయాత్ర




చాపాడు మేజర్ న్యూస్ : పెహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా, ఉగ్రవాదులను అణచడానికి, భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా ఆదివారం చాపాడు చౌరస్తాలో కూటమి నాయకులు తిరంగా యాత్ర నిర్వహించారు. ఎంతో ధైర్యంతో భారతదేశం ముందడుగు వేసి భారతీయత చాటి ప్రజలే భారతీయత %-% ప్రజలే దేశమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెలుగెత్తి చాటాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి తిరంగా ర్యాలీ ఒక చిహ్నామని, భారతీయతకు ఇదొక నిదర్శనమని నాయకులు తెలిపారు. దేశరక్షణ, సరిహద్దుల రక్షణలో అహర్నిశలు నిమగ్నమైన మన సైనికులకు మనమందరం సంఘీభావం తెలపాలన్నారు. తిరంగా యాత్ర ర్యాలీలో స్వచ్ఛందంగా భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. మండల చౌరస్తాలో నాయకులు మాట్లాడుతూ భారత దేశం ధర్మాన్ని నమ్ముకుందని, భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు, మన శత్రుదేశాలకు స్పష్టంగా అర్థమయ్యేలా నిరూపించారన్నారు. మన మహిళల సింధూరం తుడిపిన తీవ్రవాదులకు మన మహిళా సైనికుల ద్వారానే గట్టి బుద్ది చెప్పడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడ దాక్కున్నా వెతికి వెంట బడి తీవ్రవాదుల తలలు తీసే సత్తా ప్రతి భారతీయుడికి ఉందన్నారు. అనంతరం భోలో భారత్ మాతాకీ జై, ఉగ్రవాదులు నశించాలి, భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో ఉత్సహంగా సాగింది. ఈ యాత్ర సైనికులకు నైతిక మద్దతు తెలుపుతూ మన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు అలాగే మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు పిలుపుమేరకు మన గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఈరోజు కూటమి ప్రభుత్వం తిరంగా ర్యాలీ జరుపుచున్నది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం మండల అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి, ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ద్వార్యల గురువిరెడ్డి, డిస్ట్రిబ్యూటీ కమిటీ మెంబర్ లోకేష్ రెడ్డి, లింగం దిన్నె నారపరెడ్డి, పట్నం శేఖర్ రెడ్డి, అల్లాడు పల్లి గుండు వీరయ్య, రాము, ఆంజనేయులు,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి,, చాపాడు బిజెపి మండల అధ్యక్షులు లింగం దీన్నే చిన్న గోపాల్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు బొగ్గుల చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కోదండ రామయ్య, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పూజా లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు నందివర్ధనాచారి, బత్తల రమణయ్య, ఉపాధ్యక్షులు చంద్ర ఓబుల్ రెడ్డి,, కార్యదర్శి జనార్దన్ రెడ్డి, చీపాడు శీనయ్య మరియు ప్రజలు కూటమి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగినది.

# పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు (యస్ పీ జీ) దేవాలయంను సందర్శించిన సిఐ శ్రీనివాసులు



కలసపాడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కలసపాడు సగిలేరు ఒడ్డున ఉన్న ఎస్పిజీ, పరిశుద్ధ పేతురు,పరిశుద్ధ పౌలు దేవాలయమును పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు , వారి మిత్రులు ఉపాధ్యాయులు సోమయ్య ఆది వారం ఎస్పీజీ చర్చిని సందర్శించారు. చర్చి ప్రాంగణం లో కలియతిరిగి దేవాలయను ఆర తీశారు దేవాలయ చరిత్ర అడిగి తెలుసు కున్నారు. డీనరీ చైర్మన్ రెవరెండ్ మద్దెల ఆనంద కుమార్ బాబు ఆధ్వర్యంలో శ్రీనివాసులుని సన్మానించారు. కార్యక్రమం లో రెవ. ఎస్.ఆశిష్ గాబ్రియేల్ బాబు, బేబీ సరోజ, శ్రీనివాస్ పాల్, సాల్మన్ పాల్గొన్నారు.